
# ఒకేసారి రెండు సినిమాలు..

## ఈ సారైనా హిట్టు దక్కేనా?




నితిన్ హిట్టు కొట్టి చాలా కాలం కావొస్తోంది. భీష్మ నితిన్ నుండి వచ్చిన లాస్ట్ హిట్. ఇటీవల కాలంలో మూడు సినిమాలు చేసాడు ఈ హీరో, కానీ వేటికవే డిజాస్టర్ లుగా మిగిలాయి తప్ప యావరేజ్ కూడా నిలబడలేక పోయాయి. కానీ ప్రస్తుతం ఈ యంగ్ హీరో వరుస సినిమాలతో షూటింగుల్లో బిజీ బిజీగా ఉన్నాడు. నితిన్ హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో రాబిన్ హుడ్ అనే చిత్రంలో నటిస్తున్నాడు. గతంలో భీష్మ రూపంలో తనకు హిట్ ఇచ్చిన దర్శకుడుతో చేస్తున్న ఈ చిత్రంతో ఎలాగైనా హిట్ కొడతానని ధీమాగా ఉన్నాడు నితిన్. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది ఈ చిత్రం. మరోవైపు పవన్ కళ్యాణ్ తో 'వకీల్ సాబ్' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని తెరకెక్కించిన శ్రీరామ్ వేణు డైరెక్షన్ లో 'తమ్ముడు' అనే భారీ యాక్షన్ చిత్రంలో నటిస్తున్నాడు నితిన్. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన భారీ సెట్స్ లో యాక్షన్ ఘట్టాలను తెరకెక్కిస్తున్నారు. ఈ పోరాట సన్నివేశాలను సుమారు 70 మంది ఫైటర్స్ తో, ప్రీ క్లైమాక్స్ యాక్షన్ ఎపిసోడ్ షూట్ జరుగుతుందని తెలుస్తుంది. ఈ షెడ్యూల్ లో నితిన్, సప్తమి గౌడ, టెంపర్ వంశీ తదితరులు పాల్గొంటున్నారు. ప్రస్తుతం 70 % షూట్ పూర్తియినట్టు సమాచారం. ఈ రెండు చిత్రాలు తనను ఫ్లాప్ ల నుండి గట్టెక్కిస్తాయని ధీమాగా ఉన్నాడు హీరో నితిన్. షూటింగ్ చివరి దశలో ఉన్న రాబిన్ హుడ్ చిత్రాన్ని డిసెంబర్ విడుదలకు ప్లాన్ చేస్తున్నారు నిర్మాతలు.



# చాలా రోజుల తరువాత మీడియా ముందుకు సమంత

కొద్ది రోజులుగా మీడియాకు దూరంగా ఉన్న సమంత, చాలా రోజుల తరువాత ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. త్వరలో సిటాడెట్: హనీ బనీ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతున్న నేపథ్యంలో కెరీర్ గురించి మాట్లాడారు. అదే సమయంలో కొన్ని పర్సనల్ విషయాలు కూడా షేర్ చేసుకున్నారు. ఖుషి రిలీజ్ తరువాత కంప్లీట్‌గా మీడియాకు దూరమయ్యారు సమంత. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా కనిపించినా.. డైరెక్ట్‌గా మీడియాతో మాత్రం మాట్లాడలేదు. కొద్ది రోజులుగా మీడియాకు దూరంగా ఉన్న సమంత, చాలా రోజుల తరువాత ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. త్వరలో సిటాడెట్: హనీ బనీ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతున్న నేపథ్యంలో కెరీర్ గురించి మాట్లాడారు. అదే సమయంలో కొన్ని పర్సనల్ విషయాలు కూడా షేర్ చేసుకున్నారు. ఖుషి రిలీజ్ తరువాత కంప్లీట్‌గా మీడియాకు దూరమయ్యారు సమంత. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా కనిపించినా.. డైరెక్ట్‌గా మీడియాతో మాత్రం మాట్లాడలేదు. తాజాగా తన నెక్స్ట్ ప్రాజెక్ట్ రిలీజ్‌కు రెడీ అవుతున్న నేపథ్యంలో మళ్లీ మీడియాతో టచ్‌లోకి వచ్చారు. ఖుషి తో పాటు సిటాడెల్ ఇండియన్ వర్షన్ షూటింగ్ పూర్తి చేశారు సమంత. భారీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ వెబ్ సిరీస్ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ స్టేజ్‌లో ఉంది. త్వరలో డిజిటల్ ఆడియన్స్ ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో లీడ్ రోల్‌లో నటించిన సమంత ప్రమోషన్స్‌కు రెడీ అవుతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సామ్ గత మూడేళ్లుగా తన జీవితంలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు.కొంత కాలం చాలా కష్టాలు పడ్డా అన్న సమంత, ఆ ఇబ్బందులే తనను మరింత బలంగా తయారు చేశాయన్నారు. అలాంటి రోజులు మళ్లీ తన జీవితంలో రాకూడదని కోరుకుంటున్నా అన్నారు. అనారోగ్య కారణాలతో షూటింగ్స్‌కు బ్రేక్ ఇచ్చిన ఈ బ్యూటీ, ఇటీవల మా ఇంటి బంగారం పేరుతో ఓ ను ఎనౌన్స్ చేశారు. త్వరలో ఈ షూటింగ్ స్టార్ట్ చేసేందుకు రెడీ అవుతున్నారు. అదే సమయంలో బాలీవుడ్‌లోనూ కొన్ని ప్రాజెక్ట్స్ డిస్కషన్ స్టేజ్‌లో ఉన్నాయి.

# సింగపూర్‌లో రెండో మాస్టర్స్ పట్టా పొందిన పవన్ భార్య




పవన్ కళ్యాణ్ సతీమణి శ్రీమతి అనా కొణిదెల సింగపూర్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు. శ్రీమతి అనాకి ఇది రెండో మాస్టర్స్ డిగ్రీ. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ లో వైభవంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో పట్టా స్వీకరించారు. ఆగ్నేయాసియా దేశాల కళలు, సామాజిక విజ్ఞానం (ఆర్ట్స్ మరియు సోషల్ సైన్సెస్) లో ఆమె ఈ మాస్టర్స్ చేశారు. మాస్టర్స్ పట్టా పొందినందుకు తన సతీమణికి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. అనా కొణిదెల ముందు రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్శిటీలో చదివారు. అక్కడ ఓరియంటల్ స్టడీస్ లో హానర్స్ పట్టా పొందారు. ఆసియా దేశాల చరిత్ర, భాషలు, జీవన విధానంపై అధ్యయనానికి గాను తొలుత డిగ్రీ పొందారు. ఆ అధ్యయనంలో థాయిలాండ్ చరిత్ర ఒక ప్రత్యేక సబ్జెక్ట్ గా ఉంది. సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్శిటీలో ఉ ండగానే మూడు భాషలు కూడా నేర్చుకున్నారు. ఆ తర్వాత బ్యాంకాక్‌లోని చులాలాంగ్‌కార్న్ యూనివర్సిటీ నుంచి థాయ్ స్టడీస్‌లో అనా మొదటి మాస్టర్స్ డిగ్రీ సాధించారు.




## టాలీవుడ్‌లో

# డిసెంబర్ కన్ఫ్యూజన్

## క్యూకట్టిన బడా హీరోల సినిమాలు



ఈ డిసెంబర్‌లో గేమ్ చేంజర్ రానుందా? ఈ డిసెంబర్ ఇండస్ట్రీకి గేమ్ చేంజర్‌గా మారనుందా? ఆ నెల్లోనే రాజా సాబ్ థియేటర్లలోకి ఎంట్రీ ఇస్తారా? పుష్ప సీక్వెల్ రిలీజ్ ఉంటుందా? లేదా? ...ఈ డౌట్ వల్ల క్రియేట్ అవుతున్న ఈ కన్‌ఫ్యూజన్‌కి ఫుల్‌స్టాప్ పడేదెప్పుడు? అనౌన్స్ చేసిన టైమ్‌కి పక్కాగా ల్యాండ్ అయితే డిసెంబర్ 6న థియేటర్లలో పుష్పరాజ్ అసలు తగ్గేదేలే మేనరిజాన్ని విట్‌నెస్ చేయొచ్చు ప్రేక్షకులు. కానీ ఇప్పుడు పుష్ప సీక్వెల్ రిలీజ్ ఉంటుందా? ఈ డిసెంబర్‌లో గేమ్ చేంజర్ రానుందా? ఈ డిసెంబర్ ఇండస్ట్రీకి గేమ్ చేంజర్‌గా మారనుందా? ఆ నెల్లోనే రాజా సాబ్ థియేటర్లలోకి ఎంట్రీ ఇస్తారా? పుష్ప సీక్వెల్ రిలీజ్ ఉంటుందా? లేదా? ...ఈ డౌట్ వల్ల క్రియేట్ అవుతున్న ఈ కన్‌ఫ్యూజన్‌కి ఫుల్‌స్టాప్ పడేదెప్పుడు? అనౌన్స్ చేసిన టైమ్‌కి పక్కాగా ల్యాండ్ అయితే డిసెంబర్ 6న థియేటర్లలో పుష్పరాజ్ అసలు తగ్గేదేలే మేనరిజాన్ని విట్‌నెస్ చేయొచ్చు ప్రేక్షకులు. కానీ ఇప్పుడు పుష్ప సీక్వెల్ రిలీజ్ ఉంటుందా? లేదా అనే టాపిక్ మీద ఫిల్మ్ నగర్‌లో పెద్ద చర్చే జరుగుతోంది. మిగిలిన ల రిలీజ్ డేట్లు కూడా డిసెంబర్‌లో కనిపిస్తుండటంతో అనుమానాలు మరింత ముదురుతున్నాయి. మా డిసెంబర్‌లో వచ్చేస్తుంది అని గట్టిగా చెప్పారు మంచు విష్ణు. పుష్పరాజ్ రాకపోతే ఆ గ్యాప్‌ని క్యాష్ చేసుకోవడానికి చాలా లే సన్నద్ధమవుతున్నాయంటున్నారు క్రిటిక్స్. అటు గేమ్ చేంజర్ కూడా డిసెంబర్‌లో విడుదలయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఆల్రెడీ పోస్ట్ ప్రొడక్షన్ చేసుకోవడానికి కూడా కావాల్సినంత సమయం ఉండటంతో క్రిస్మస్ టైమ్ గ్లోబల్‌స్టార్‌కి... మంచి ముహూర్తమనే అంటున్నారు ట్రేడ్ పండిట్స్. ఇటు రాజా సాబ్‌ని కూడా డిసెంబర్‌కే తీసుకురావడానికి ప్లానింగ్ జరుగుతోందట. వచ్చే ఏడాది సంక్రాంతికి అనుకున్నారు రాజాసాబ్‌ని. ప్రభాస్ సంక్రాంతికి వస్తే, ఆ సీజన్‌కి ఖర్చీఫ్ వేసుకున్న మిగిలిన ల రిలీజులు డిస్టర్బ్ అవుతాయి. అందుకే, లాస్ట్ ఇయర్ సలార్‌ని డిసెంబర్‌లో విడుదల చేసినట్టు, ఈ ఏడాది రాజాసాబ్‌ను రంగంలోకి దింపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయట. పుష్ప 2 మేకర్స్ నుంచి పక్కాగా ఓ మాట వినిపించేవరకు ఇలాంటి ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెట్టడం కష్టం అంటున్నారు విమర్శకులు.



## ఫీమేల్ ఓరియేంటెడ్ చిత్రాలకు

# కేరాఫ్ అడ్రస్ ఐశ్వర్య రాజేష్

ఐశ్వర్య రాజేష్ కోలీవుడ్ ఇండస్ట్రీలో వరుస అవకాశాలు అందుకుంటుంది. తమిళ సినీ పరిశ్రమలో ఈ బ్యూటీ బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ లతో దూసుకుపోతుంది. ప్రస్తుతం తమిళ పరిశ్రమలో రాణిస్తోంది. ఫీమేల్ ఓరియేంటెడ్ చిత్రాలకు ఐశ్వర్య రాజేష్ కేరాఫ్ అడ్రస్. హీరోయిన్ పాత్రలే కాకుండా విభిన్న కంటెంటే.. వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఐశ్వర్య రాజేష్.. కానీ కోలీవుడ్ ఇండస్ట్రీలో వరుస అవకాశాలు అందుకుంటుంది. తమిళ సినీ పరిశ్రమలో ఈ బ్యూటీ బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ లతో దూసుకుపోతుంది. ప్రస్తుతం తమిళ పరిశ్రమలో రాణిస్తోంది. ఫీమేల్ ఓరియేంటెడ్ చిత్రాలకు ఐశ్వర్య రాజేష్ కేరాఫ్ అడ్రస్. హీరోయిన్ పాత్రలే కాకుండా విభిన్న కంటెంటే.. వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇటు తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితమే. ఇన్నాళ్లు ల్లో పద్ధతిగా కనిపించిన ఈ బ్యూటీ.. ఇప్పుడు గ్లామర్ డోస్ పెంచేసింది. మోడ్రన్ డ్రెస్సుల్లో ఐశ్వర్య చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరలవుతుంది. ఐశ్వర్య లేటెస్ట్ లుక్స్ చూసి ఆశ్చర్యపోతున్నారు నెటిజన్స్. కౌసల్య కృష్ణమూర్తి తో తెలుగు తెరకు పరిచయమయ్యింది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సరసన వరల్డ్ ఫేమస్ లవర్ లో మెరిసింది. ఈ మూవీలో సహజ నటనతో కట్టిపడేసింది. ఎప్పుడూ సంప్రదాయబద్ధంగా కనిపించే ఐశ్వర్య ఇప్పుడు మాత్రం గ్లామర్ డోస్ పెంచేసి మోడ్రన్ డ్రెస్సుల్లో మైండ్ బ్లాంక్ చేస్తుంది. తాజాగా ఐశ్వర్య లుక్స్‌పై క్రేజీగా కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.

# నేషనల్ క్రష్ త్రిప్తి దిమ్రీ



ఒక్కసారిగా ఫేమ్ సొంతం చేసుకున్నారు బాలీవుడ్ నటి త్రిప్తి దిమ్రీ ఈ సినిమా తర్వాత యూత్‌లో ఆమెకు ఫాలోయింగ్ విపరీతంగా పెరిగింది. దీంతో ఆమె నేషనల్ క్రష్‌గా గుర్తింపు సొంతం చేసుకున్నారు. అభిమానులు తనని 'నేషనల్ క్రష్' అని పిలవడంపై తాజాగా త్రిప్తి స్పందించారు. ఆ ట్యాగ్ విషయంలో తాను ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. "బాలీవుడ్‌లో కెరీర్ మొదలుపెట్టి దాదాపు ఏడేళ్లు అయ్యింది. అందుకు సంతోషంగా ఉన్నా. గొప్ప నటీనటులు, దర్శకులతో వర్క్ చేస్తానని కెరీర్ ఆరంభంలో ఎప్పుడూ అనుకోలేదు. ఎందుకంటే, యాక్టింగ్‌ను నేను సీరియస్‌గా తీసుకోలేదు. మొదటి సినిమా పూర్తైన తర్వాత కెరీర్‌ను విధికే వదిలేశా. 'ఒక సినిమా పూర్తి చేశా. అదృష్టం ఉంటే రెండో సినిమా రావొచ్చు' అనుకున్నా. అలాంటి సమయంలో 'లైలా మజ్ను' కోసం ఆడిషన్‌లో పాల్గొన్నా. ఆనాటి నుంచి యాక్టింగ్‌పై దృష్టిపెట్టా. నటనలో శిక్షణ తీసుకొన్నా. ప్రేక్షకులు నా నటనతో కనెక్ట్ అవుతున్నారు. నేషనల్ క్రష్ అనేది నా దృష్టిలో ట్యాగ్ మాత్రమే కాదు. అభిమానుల ప్రేమ. వాళ్లు నన్ను అలా పిలుస్తున్నందుకు ఆనందంగా ఉన్నా. ఇది నాపై మరింత బాధ్యత పెంచింది. ప్రేక్షకులను అలరించే చిత్రాల్లో నటించాలని తెలియజేసింది" అని తెలిపారు. త్రిప్తి నటించిన సరికొత్త చిత్రం 'బ్యాడ్‌న్యూస్'. ఆనంద్ తివారీ దర్శకుడు. విక్కీ కౌశల్, అమీ విర్క్ కీలక పాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య శుక్రవారం ఈసినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. మంచి టాక్ సొంతం చేసుకుంది.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH.** "RNI. Title- Code: TELTEL12231. Cell: 9705231654.